మహిళల ఆర్థిక స్వావలంబన..

## కుటుంబ ప్రగతికి దోహదం




విద్య, వైజ్ఞానిక ప్రదర్శనను ప్రారంభించి, పరిశీలిస్తున్న ప్రొఫెసర్ ముత్యంరెడ్డి

మలక్‌పేట, అక్టోబర్ 31: మహిళల ఆర్థిక స్వావలంబన కుటుంబాల ఆర్థిక ప్రగతికి దోహదపడుతుందని మాజీ రిజిస్టర్ మహాత్మాగాంధీ యూనివర్సిటీ ప్రొఫెసర్ ముత్యంరెడ్డి, జీఈ ఫైనాన్స్ ఆలిండియా వైస్ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ ఈ.సత్యనారాయణ అన్నారు. కుటుంబ, వ్యాపార రంగాల ఆర్థిక ప్రగతిలో మహిళల పాత్ర కీలకమని, పొదుపు చేయడంలో మహిళలకు ఎవరూ సాటిరారన్నారు. కామర్స్ అండ్ మేనేజ్‌మెంట్ దినోత్సవం పురస్కరించుకొని దిల్‌సుఖ్‌నగర్‌లోని అనిబీ సెయింట్ మహిళా డిగ్రీ కళాశాలలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విద్య, వైజ్ఞానిక ప్రదర్శనను వారు ప్రారంభించారు. వ్యాపార రంగంలో రాణించాలంటే ప్రధానంగా పెట్టుబడుల మీద దృష్టి సారించాలని సూచించారు. కామర్స్ అండ్ మేనేజ్‌మెంట్ సబ్జెక్ట్ ముఖ్యమైనదని, జీవితంలో ప్రతి ఒక్కరికీ ఉపయోగపడే అంశమని పేర్కొన్నారు. ప్రతిభ కనబరచిన విద్యార్థినులకు బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి డాక్టర్ శ్యాంసుందర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ దయాకర్‌రెడ్డి, సుమతి, ప్రిన్సిపాల్ సురేఖ రెడ్డి, అధ్యాపకులు దేవకి, లావణ్య, భాస్కరలక్ష్మి, అసిఫా పాల్గొన్నారు.




మాట్లాడుతున్న కళాశాల కార్యదర్శి శ్యాంసుందర్ రెడ్డి

# బీఆర్ఎస్ మైనార్టీసభ విజయవంతం



హోం మంత్రి మహమూద్ అలీకి అభినందనలను తెలియజేస్తున్న లాయక్ అలీ, చిత్రంలో నియోజకవర్గం ఇన్‌చార్జి ఆజంఅలీ, మునావర్ ఖాన్

చాదర్‌ఘాట్, అక్టోబర్ 31: జల విహార్‌లో జరిగిన బీఆర్ఎస్ మైనార్టీ సభ విజయవంతమైందని మలక్‌పేట నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి లాయక్‌అలీ అన్నారు. సభ సక్సెస్ కావడంతో లాయక్ అలీ హోంమంత్రి మహమూద్ అలీని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా లాయక్ అలీ మాట్లాడుతూ.. మైనార్టీలందరూ బీఆర్ఎస్‌కు మద్దతు తెలుపుతున్నారని, ఇది జల్‌విహార్‌లో సభ ద్వారా రుజువయ్యిందన్నారు. రాష్ట్రం నలుమూలల నుంచి అనేక మంది సభకు స్వచ్ఛందంగా విచ్చేశారన్నారు. మైనార్టీలు బీఆర్ఎస్ వైపు ఉన్నారన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వాన్ని మరోసారి ఓటువేసి గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. సభ గ్రాండ్ సక్సెస్ అయినందుకు రాష్ట్ర మంత్రులు కేటీఆర్, మహమూద్ అలీ, మలక్‌పేట నియోజకవర్గం ఇన్‌చార్జి ఆజంఅలీ లకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మునావర్ ఖాన్, టీటీవీ ఉర్దూ ఎండీ మహ్మద్ పుర్కాన్ అహ్మద్ ఉన్నారు.

## సంక్షేమ పథకాలే గెలిపిస్తాయి



గౌలిపురా డివిజన్ పరిధిలోని ఎస్ఆర్టీ కాలనీలో మహిళా పొదుపు సంఘాల సభ్యులతో బీఆర్ఎస్ అభ్యర్థి సామ సుందర్ రెడ్డి

సైదాబాద్, అక్టోబర్ 31 : ప్రభుత్వ సంక్షేమ పథకాలే బీఆర్ఎస్‌ను గెలిపిస్తాయని యాకుత్‌పుర బీఆర్ఎస్ అభ్యర్థి సామ సుందర్ రెడ్డి అన్నారు. మంగళవారం గౌలిపురా డివిజన్ పరిధిలోని ఎస్ఆర్టీ కాలనీలో మహిళా పొదుపు సంఘాల సభ్యులతో నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా సామ సుందర్ రెడ్డి మాట్లాడుతూ..ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల కోసం పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి స్వయం సహాయ పొదుపు సంఘాల ద్వారా రుణాలు అందజేశారన్నారు. సభ్యులు తయారుచేసిన వస్తువులను మార్కెటింగ్ వ్యవస్థను కల్పించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో మహిళా సంఘం నాయకులు, డివిజన్ బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# మెరుగైన వసతులు కల్పించా..

మలక్‌పేట, అక్టోబర్ 31 : మలక్‌పేట నియోజకవర్గంలో ప్రజలు కోరిన విధంగా అన్ని సమస్యలను పరిష్కరించి మెరుగైన వసతులు కల్పించానని మలక్‌పేట ఎమ్మెల్యే బ్దుల్లా బలాల తెలిపారు. మంగళవారం మలక్‌పేటలో సామాజికవేత్త డాక్టర్ జయస్వామి ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఇంకేమైనా మిగిలి ఉంటే వాటిని పూర్తి చేసేందుకు, ప్రజలకు సేవలందించేందుకు తాను సిద్దంగా ఉంటానని అన్నారు. సామాజికవేత్త డాక్టర్ జయస్వామి మాట్లాడుతూ.. సమాజంలో హత్యా రాజకీయాలు ఎక్కువైనాయని, ప్రజల్లో అభద్రతా భావం ఎక్కువైందని తెలిపారు. ప్రజల అభిమానాన్ని చూరగొన్న నాయకుడు ఎమ్మెల్యే అబ్దుల్లా బలాల అని అన్నారు. సామాజికవేత్త డాక్టర్ జయస్వామి ఎమ్మెల్యే బలాల, పాత మలక్‌పేట డివిజన్ ఎంఐఎం అధ్యక్షుడు షఫీలను గజమాల తో సన్మానించారు. కార్యక్రమంలో ఎంఐఎం నాయకుడు వాసు, పాత మలక్‌పేట డివిజన్ ఉత్సవాల కమిటీ చైర్మన్ చౌకి రవికుమార్ పటేల్ పాల్గొన్నారు.

### గ్రూప్ మీటింగ్‌లతో బిజీ..

చాదర్‌ఘాట్, అక్టోబర్ 31 : నాలుగోసారి విజయం సాధించాలనే దిశగా మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాల ఎన్నికల ప్రచారంలో దూసుకెళ్లుతున్నారు. నియోజకవర్గంలోని డివిజన్లలో వివిధ వర్గాల వారితో, కమ్యూనిటీ అసోసియేషన్‌లు, బస్తీలు, కాలనీల్లో మత పెద్దలు, క్రిస్టియన్ అసోసియేషన్ సభ్యులతో గ్రూప్ మీటింగ్ నిర్వహిస్తూ బిజీగా ఉంటున్నారు. ప్రతి రోజు డివిజన్ల వారీగా మీటింగ్‌లను నిర్వహిస్తూ నేరుగా కలుస్తున్నారు. మరోసారి అవకాశం కల్పిస్తే చేపట్టే కార్యక్రమాల గురించి వివరిస్తున్నారు. డివిజన్ కార్పొరేటర్లు, నాయకులు సమన్వయంతో ఏకతాటి పై గ్రూప్ సమావేశాలు గ్రాండ్ సక్సెస్ చేసేందుకు ఏర్పాట్లను ముమ్మరంగా చేస్తున్నారు. నియోజకవర్గం మొత్తం ఒక దఫా ప్రచార కార్యక్రమాలతో చుట్టేసి స్థానికుల్లో భరోసాను కల్పిస్తున్నారు. మూడు సార్లు అఖండ మెజారిటీతో గెలిపించి, నాలుగోసారి కూడా అదే తరహాలో ఆదరించాలని ఎమ్మెల్యే అహ్మద్ బలాల ఓటర్లను ఆకట్టుకుంటున్నారు.



ఆజంపురా డివిజన్ హరీలాల్ బాగ్‌లోని రషీద్ ఫంక్షన్ హాల్‌లో గ్రూప్ మీటింగ్‌లో మాట్లాడుతున్న మలక్‌పేట ఎమ్మెల్యే బలాల



మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాలను గజమాలతో సన్మానిస్తున్న సామాజికవేత్త జయస్వామి

## బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి



బీఆర్ఎస్‌లో చేరిన గిరిజన మహిళా మోర్చా నేత అనిత, రమావత్ హాథిరామ్‌నాయక్

మహేశ్వరం, అక్టోబర్ 31: బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మంగళవారం మీర్‌పేట్ కార్పొరేషన్‌కు చెందిన గిరిజన మోర్చా మహిళా నేతలు బీజేపీ, కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్ పార్టీలో వందలాది మందితో మంత్రి సబితా ఇంద్రారెడ్డి సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరుతున్నారన్నారు. మహిళా అధ్యక్షురాలు అనిత, గిరిజన మోర్చా అధ్యక్షురాలు రమవత్ హాథిరామ్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్త ప్రభాకర్‌రెడ్డిపై దాడి హేయమైన చర్య



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

వనస్థలిపురం, అక్టోబర్ 31 : అధికారంలోకి రావడం కోసం రాష్ట్రంలో అశాంతి రేపేందుకు కాంగ్రెస్ పార్టీ కుట్రలు చేస్తోందని ఎల్బీనగర్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. మంగళవారం వనస్థలిపురం డివిజన్ ఆర్టీసీ కాలనీలో జరిగిన ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడారు. కొత్త ప్రభాకర్‌రెడ్డిపై హత్యాయత్నాన్ని తీవ్రంగా ఖండించారు. రెండుసార్లు ఎంపీగా పనిచేసిన, సౌమ్యుడైన నాయకుడిపై దాడిచేయడం హేయమైన చర్య అన్నారు.

## అధికారులు అప్రమత్తంగా ఉండాలి



శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న కలెక్టర్ భారతీ హోలికేరీ

ఎల్బీనగర్, అక్టోబర్ 31: ఎల్బీనగర్ నియోజకవర్గంలో ఎన్నికల ప్రక్రియను విజయవంతంగా నిర్వహించాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ భారతీ హోలికేరీ అన్నారు. సరూర్‌నగర్ ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఎల్బీనగర్ నియోజకవర్గం ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారుల శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ భారతి మాట్లాడుతూ.. ఎన్నికల నిర్వహణలో కీలకపాత్ర వహించే అధికారులంతా జాగ్రత్తలు పాటిస్తూ, విధులు నిర్వహించాలన్నారు. రిటర్నింగ్ అధికారి పంకజ, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు పాల్గొన్నారు.

**రిటర్నింగ్ కార్యాలయం వద్ద సరిహద్దుల గుర్తింపు..**

ఎల్బీనగర్ నియోజకవర్గం రిటర్నింగ్ కార్యాలయమైన ఎల్బీనగర్ జోనల్ కార్యాలయం వద్ద వంద మీటర్ల సరిహద్దులను గుర్తించేందుకు రిటర్నింగ్ అధికారి పంకజ, పోలీస్ అధికారులు పరిశీలించారు.

## అభివృద్ధికే పట్టం కట్టండి

ఎల్బీనగర్, అక్టోబర్ 31 : ఎల్బీనగర్‌లో అభివృద్ధికి పట్టం కట్టాలని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి సతీమణి, జయచంద్రారెడ్డి చారిటబుల్ ట్రస్టు చైర్‌పర్సన్ దేవిరెడ్డి కమలా సుధీర్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటి ప్రచారంలో కమలా సుధీర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో లింగోజిగూడ డివిజన్ మాజీ కార్పొరేటర్ ముద్రబోయిన శ్రీనివాస్‌రావు, నాయకులు పార్శపు శ్రీధర్ పాల్గొన్నారు.